ఆలయంలో అన్నదానం

జగద్గిరిగుట్ట: జగద్గిరి నగర్‌లోని మంకాలమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు బోనాల సందర్భంగా సమర్పించిన ఒడిబియ్యంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమంత్ చారి, నాగరాజు, రాజేష్, శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఇన్నారెడ్డికి రాష్ట్ర రత్న అవార్డు

సుభాష్‌నగర్: యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చైర్మన్ టి.ఇన్నారెడ్డి రాష్ట్ర రత్న అవార్డు పొందారు. మంగళవారం హర్యానాలో జరిగిన సంస్థ సుప్రీం నరేంద్ర ఆరోరా, నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఉప్పు సంజీవరావు, స్టేట్ కో ఆర్డినేటర్ సౌజన్యల చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.

ఘనంగా సీతారాం ఏచూరి జయంతి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రంగారెడ్డినగర్: అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని కార్యాలయంలో సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. జేఎన్‌యు విద్యార్థి సంఘం నాయకుడిగా, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పసుల అంజయ్య, దేవదానం, కరుణాకర్, శ్రీనివాస్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

రంగారెడ్డినగర్: సీఐఈ గాంధీనగర్ ఇండస్ట్రీయల్ ఏరియా సర్వీస్ సొసైటీ చైర్‌గా ఎన్నికైన స్వామిగౌడ్‌ను మంగళవారం కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అభినందించారు. స్వామిగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా సత్కరించారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్ వైద్యం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి


లబ్ధిదారులకు చెక్కులందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్ : సీఎంఆర్‌ఎఫ్ పథకంతో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్‌గౌడ్, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, సంజీవరెడ్డి, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, గణేష్, శ్రీధర్‌రెడ్డి, గఫ్పార్, ఎండీ నయీమ్, రహీమ్, ఖలీం, హరికిరణ్, కరణ్, నర్సింహారెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీపీఎం వినతి


వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నిజాంపేట్: ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. బాచుపల్లి మండలం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 25 డివిజన్‌లో ఇటీవలే సర్వే నిర్వహించారు. సర్వేలో వచ్చిన సమస్యలను అధికారులకు వివరిరంచారు. కార్యక్రమంలో సీపీఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ రాథోడ్, మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 25వ డివిజన్ లక్ష్మణరావు, కుమారస్వామి, కోటేశ్వరరావు, రమేష్ కుమార్, విజయ్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదం

సుభాష్‌నగర్: గీక్స్ ఫర్ గీక్స్ క్యాంపస్ బాడీ కార్యకలాపాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడతాయని పీహెచ్‌కే గ్రూప్ చైర్మన్ పెనుమర్తి హరికృష్ణ, గౌరవ అతిథి గీక్స్‌ఫర్‌గీక్స్ ప్రతినిధి పుల్కిత్ శర్మ అన్నారు. దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ కళాశాల గీక్స్‌ఫర్‌గీక్స్ క్యాంపస్ బాడీని మంగళవారం కళాశాలలో విజయవంతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుంపు నుంచి ప్రత్యేకంగా నిలబడటానికి విద్యార్థులను బలోపేతం, కోడింగ్ సంస్కృతిని సృష్టించడం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ ప్రొఫెసర్ రవీంద్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, ది గీక్స్‌ఫర్‌గీక్స్ ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ మామిడిశెట్టి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


సుభాష్‌నగర్‌లోని వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్ ఇన్వెస్టిచర్‌లో పాల్గొన్న ట్రాఫిక్ ఎస్‌ఐ సందీప్, స్కూల్ కరస్పాండెంట్ సునీత తదితరులు

– కుత్బుల్లాపూర్

సంక్షేమ ఫలాలు అందేలా కృషి


ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసానికి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా దుండిగల్ మున్సిపల్ పరిధి డీపోచంపల్లిలోని చంద్రశేఖర్ రెడ్డి నగర్‌లో ఎల్లమ్మ పోచమ్మ ఆలయ మూడవ వార్షికోత్సవంలో శ్రీశైలంగౌడ్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

యువత రాజకీయాల్లో రాణించాలి

కుత్బుల్లాపూర్: సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా స్థానిక సంస్థల్లో యువత భాగస్వామ్యం పెరగాలని సామాజికవేత్త, లీడర్‌షిప్ డైరెక్టర్ మధుబాబు చికిలే అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జగద్గిరి గుట్ట, భూదేవి హిల్స్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన దేశం యువ భారత్‌గా ఉందని, ప్రపంచం మన వైపు చూస్తోందన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాంబ్లె, సతీష్ దండే పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో జీవితాన్ని అంధకారం చేసుకోవద్దు


అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు


ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ..

నిజాంపేట్: ర్యాగింగ్‌తో జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఎస్‌హెచ్‌ఎం సతీశ్ కుమార్ అన్నారు. ప్రగతినగర్‌లోని వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో మంగళవారం ర్యాగింగ్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్‌ఐ ఎ.హరీశ్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ర్యాగింగ్ భూతాన్ని సమూలంగా నిర్మూలించడం అవసరమని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్యాంపస్ జీవితాన్ని ఆస్వాదిస్తూ చక్కగా చదువుకుని ఉద్యోగార్హతకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. ర్యాగింగ్ అనేది చిన్న విషయం కాదని, అది క్రిమినల్ చట్ట పరిధిలోని నేరంగా గుర్తించాలని చెప్పారు. విద్యార్థులు ఉద్యోగాల్లో చేరే ముందే, ఇతర సందర్భాల్లో పోలీస్ వెరిఫికేషన్ పత్రం కోసం సంస్థలు తమని సంప్రదిస్తాయని, ర్యాగింగ్ సంబంధిత కేసుల వల్ల కూడా మంచి అవకాశాలు చేజారిపోవచ్చని హెచ్చరించారు. కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్ డా.ఎమ్.శ్రీధర్, కళాశాల సంచాలకులు డా.బి.చెన్నకేశవరావు, కళాశాల ప్రధానాధ్యాపకులు డా.సీడీ నాయుడు, కళాశాల పరిపాలనాధికారి విశ్రాంత కర్నల్ డి.రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీలో..

సుభాష్‌నగర్: ర్యాగింగ్ పేరుతో విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ డాక్టర్ ప్రమోద్ అన్నారు. మంగళవారం సూరారంలోని మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీలోని మహేశా డెంటల్ కళాశాల క్యాంపస్‌లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సూరారం ఎస్‌ఐలు మురళీగౌడ్, అనీత, లీనాలు పాల్గొని ర్యాగింగ్ వల్ల జరిగే నష్టాలు, ర్యాగింగ్ కు పాల్పడిన వారికి పడే శిక్షలపై క్లుప్తంగా వివరించారు. అనంతర ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెల్త్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్‌సాగర్


మాట్లాడుతున్న పెద్దబుద్దుల సతీష్‌సాగర్

కుత్బుల్లాపూర్: మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పెద్దబుద్దుల సతీష్‌సాగర్ అన్నారు. మంగళవారం దూలపల్లిలోని మంచినీళ్ల బావి వద్ద చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ లైన్లు అస్తవ్యస్తంగా మారాయని, వీధి దీపాలు వెలుగక బస్తీలు, కాలనీల్లో అంధకారం నెలకొంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కంచే విధంగా కృషి చేస్తానన్నారు. సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జనార్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీరాజు, నాయకులు నరసింహ, సత్యనారాయణ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, మహేందర్‌సాగర్, తిరుపతి, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

15న వరలక్ష్మీ వ్రతం

జగద్గిరిగుట్ట: చింతల్ శ్రీ సాయి కాలనీలోని హనుమాన్, పోచమ్మ ఆలయ ప్రాంగణంలో 15న సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహంచనున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.